
# చెల్లె

శ్రీమతి ప్రభా సుబ్బారావు



వరండాలో వాలు కుర్చీలో కూర్చుని తదేక దీక్షతో చదువుకుంటున్న చిట్టిబాబు, తమ ఇంటిముందు లారీ ఆగిన శబ్దం వినబడడంతో తలెత్తి చూశాడు.

ఆ వీధిలోకి లారీలు ఎప్పుడో గానీ రావు. ఒకవేళ వచ్చియీ అంటే ఎవరైనా ఆ వీధిలోంచి మకాం ఎత్తేయడమో, లేక కొత్తవాళ్లు రావడమో జరుగుతున్నట్టు లెక్క

! లారీపైన టార్పాలిన్ కప్పి ఉంది. చదువుతున్న పుస్తకాన్ని నేలమీద ఉంచి లేచి నిలబడ్డాడు చిట్టిబాబు.

లారీ డ్రైవర్ ఓ వైపునుంచీ, మరో ఇద్దరు వ్యక్తులు మరోవైపు నుంచీ దిగి అటూ ఇటూ పరీక్షగా చూశారు. లారీ డ్రైవర్‌ని మినహాయిస్తే, మిగిలిన ఇద్దరు వ్యక్తుల్లోనూ ఒకరు మగ, ఒకరు ఆడ. వాళ్లటూ ఇటూ దిక్కులు చూస్తూండడం గమనించి, చిట్టిబాబు ఇంట్లోంచి బయటకు నడిచి వాళ్లకు ఎదురేగాడు.

వారి దగ్గరకు చేరుకున్నాక, "మీ రీ వీధిలోకి కొత్తగా వచ్చారా?" అంటూ నవ్వు మొహంతో పలకరించాడు.

మగ వ్యక్తి 'అవునవును' అని అర్థం వచ్చేలా తలను పైకీ, కిందకీ రెండుసార్లు ఆడించాడే తప్ప, నోరు విప్పి మాట్లాడే ప్రయత్నం చేయలేదు. అతణ్ణి పరీక్షగా చూశాడు చిట్టిబాబు.

సన్నగా, పొడుగ్గా రివటలా ఉన్నాడతను. కళ్లకు అద్దాలు తగిలించుకున్నాడు. కను ముక్కు తీరు బానే ఉన్నా, చూసిన వెంటనే మనిషిని ఆకట్టుకోలేని లోపం కూడా ఏదో ఉందతడి మొహంలో.

నడుంమీద రెండు చేతులూ ఉంచుకుని చిట్టిబాబువైపు ప్రశ్నార్థకంగా చూశాడు.

తల పక్కకు తిప్పి చూసిన చిట్టిబాబుకు అతడి

పక్కనే నిలబడినావిడ చీర సవరించుకోవడంలోనూ, పవిటను సరిగ్గా వేసుకోవడంలోనూ నిమగ్నమై ఉండటం కనిపించింది.

పసిమి రంగులో మిసమిసలాడిపోతోందామె. పొడుగ్గా, బొద్దుగా, శిల్పానికి చీరకట్టబెట్టినట్టుగా ఎంతో మనోహరంగా ఉందామె. రేగిన జుట్టు, అలసిన కళ్లు ఆమె అందాన్ని ద్విగుణీకృతం చేశాయి.

అతడి చూపులామె మొహంమీద తారాట్లాడుతున్న సమయంలో తను చేస్తున్న పని పూర్తి చేసి చిట్టిబాబువైపు నవ్వు మొహంతో చూసి, "మీరు ....?" అందామె అర్ధోక్తిగా.

"మా ఇల్లిదే!" అన్నాడు చిట్టిబాబు చేతిని తమ ఇంటివైపు చూపిస్తూ.

ఆమె మొహంలోకి చిరునవ్వు తిరిగి ప్రవేశించింది. "మావారు ఈ వీధిలోనే కొత్తగా ఎక్కడో ఇల్లు చూశానన్నారు. తీరా ఇప్పుడు సామాన్లతో బయల్దేరొచ్చాక తను చూసిన ఇంటిని గుర్తుపట్టలేకపోతున్నారు!" అందామె చిట్టిబాబువైపు చూస్తూ.

'సరిపోయింది! మతిమరుపు మొగుడికి సూపర్ యాక్టివ్ పెళ్లామన్నమాట!' అని మనసులో అనుకుని, "ఇంటిగలవాళ్ల పేరైనా గుర్తుందా ఆయనకు?" అన్నాడు చిట్టిబాబు.

"ఊహుఁ, ... ఆయనే ఉంటే ..." అని నాలుక్కరుచుకుని, "గుర్తు లేదట. ఇంటికి ఈశాన్యంలో బావీ, బావి చుట్టూ అరటి చెట్లూ ఉన్నాయని మాత్రం గుర్తుందంటాయనకు. నా కర్మ కాకపోతే, ఎంత తలమాసినవాడైనా ఇంటికి ఈశాన్యంలో కాకుండా నైరుతిలో నుయ్యి తవ్వించుకుంటాడా అసలూ?" అందావిడ నిట్టూరుస్తూ.

"మీరేం దిగులుపడకండి. ఇక్కడే ఉండండి. నేనిప్పుడే వస్తాను!" అంటూ పెద్ద పెద్ద అంగలతో ఆ వీధివెంబడి నడుచుకుంటూ వెళ్లాడు చిట్టిబాబు.

అతడి వెనుకే నడిచారు వాళ్లిద్దరూ. ఇంటి ఆవరణలోకి ప్రవేశిస్తూనే, "ఇదే ... ఇదే నేను చూసిన ఇల్లు! ఇప్పుడు గుర్తొచ్చింది!" అన్నాడతను జేబులోంచి తాళంచెవులు తీసి పట్టుకుని భార్యవైపు గర్వంగా చూస్తూ.

ఆమె భర్తవైపు కాక, చిట్టిబాబు వైపు చూసి నవ్వింది. "కాస్సేపు మీరు మా ఇంట్లో కూర్చోండి. ఈలోగా నేను సామాన్లు దింపించేందుకు కూలీల్ని తీసుకొస్తాను!" అని వాళ్లిద్దరినీ తమ ఇంటివైపు నడిపించి, ఇంట్లోకి తీసుకువెళ్లి తల్లికి పరిచయం చేసి ఇంట్లోనుంచి బయటపడ్డాడు చిట్టిబాబు.

మరో అరగంటలో కూలీల సాయంతో లారీలోంచి ఆఖరి వస్తువును కూడా దింపించి, ఎదురింట్లో సర్దించి, ఆమె కళ్లలోని మెరుపుల వెలుగులో ఆమె నోట్లోంచి రాలి పడిన ముత్యాల్ని ఏరుకుని తరించిపోయాడు చిట్టిబాబు.

ఈ తతంగమంతా పూర్తయ్యేసరికి చిట్టిబాబు ఒంట్లోని ఆవిరి చెమటరూపంలో బయటికొచ్చి వెంటనే స్నానం చేయాల్సిన అవసరాన్నతడికి గుర్తు చేసింది.

"స్నానం చేసి మళ్లీ వస్తానండీ!" అని ఆమెతో చెప్పి వెళ్లేందుకుద్యుక్తుడైన చిట్టిబాబును పిలిచి అందామె "చిట్టిబాబూ! స్నానం అంటే గుర్తొచ్చింది. మరేఁవనుకోకపోతే బజారుకెళ్లి సోప్ తెచ్చిపెడతావూ?"

జడ విప్పుకుంటోందామె ఆ సమయంలో.

"సామాన్లలో ఎక్కడో ఉంటుంది గానీ, ఇప్పుడు వెదికే ఓపిక లేదు!" అందామె మళ్లీ.

"ఏం సోపండి?" అన్నాడు చిట్టిబాబు మనసులో ఏవేవో ఊహలు కలగాపులగంగా కదలాడుతుండగా.

తన కే సోప్ కావాలో చెప్పిందామె.

వెళ్లినంత వేగంగానూ తిరిగొచ్చి, సోప్‌మీద ఉన్న రేపర్ తీసి సోప్ నామె చేతికందించబోయాడు చిట్టిబాబు. రెండు చేతులతోనూ జుట్టు ముడి వేసుకోవడంలో నిమగ్నమై ఉందేమో, "ఇలా పడేయ్!" అందామె, తన ఒడివైపు కళ్లతో చూపిస్తూ. అప్పుడామె రెండు కాళ్ళూ వెనక్కి మడిచిపెట్టుకుని నేలమీద కూర్చుని ఉంది. జుట్టు ముడి వేసుకుందుకు, నడుం దగ్గర్నుంచి నిటారుగా అయి, రెండు చేతుల్నీ పైకెత్తి కూర్చున్న ఆమె, ఆ భంగిమలో అతడి హృదయ స్పందననమూహ్యంగా పెంచింది. మనసులో ఏవేవో ఊహించుకుంటే రెండు చేతులమధ్యా సోప్‌ను పట్టుకుని ముందుకు వంగి, వణికే చేతులతో దాన్ని ఆమె ఒడిలో ఉంచాడు.

"పై నుంచి పడేస్తే నాకు దెబ్బ తగుల్తుందనుకున్నావా?" అందామె, ముందుగా తన ఒడిలోని సోప్‌నూ, తర్వాత అతణ్ణీ క్రీగంట చూస్తూ.

మెలికలు తిరిగిపోయాడు చిట్టిబాబు.

"అదేవిటయ్యా, ఆడపిల్లలా వంకర్లు తిరిగిపోతున్నావ్?" అంటూ ఒడిలోని సోప్‌ను చేతిలోకి తీసుకుంటూ, "ఈమధ్య ఇంత పెద్ద సైజువి కూడా వస్తున్నాయేమిటీ? ఒక్క చేత్తో ఇమడ్డంలేదు!" అందామె రెండో చేతిని కూడా దానిమీద వేసి పట్టుకుంటూ.

మళ్లీ సిగ్గుపడిపోయాడు చిట్టిబాబు.

"నేనడిగింది సోప్ గురించయ్యా బాబూ! అలా సిగ్గుపడిపోతున్నావేమిటి?" అందామె అమాయకంగా చూస్తూ.

"హి.... హి.... హి.... ఏం లేదండీ, మీరు స్నానం చేయండి. నేనూ స్నానం చేసొస్తాను!" అంటూ అక్కడనుంచి కదలబోయాడు చిట్టిబాబు.

"త్వరగా వచ్చేయ్! ఒక్కసారి బజారు కెళ్లొద్దాం!" అందామె లేచి నిలబడినప్పుడు జారిపోతున్న పవిటను సవరించుకుంటూ.

చేష్టలు దక్కి అలానే గుడ్లప్పగించి నిలబడిపోయాడు చిట్టిబాబు.

"త్వరగా రావయ్యా అంటే, అలా నావైపు దిక్కులు చూస్తావేమిటి?" అంటూ తనవైపోసారి చూసుకుని తలెత్తి అతడివైపు చూసిందామె.

గుటకలు మింగాడు చిట్టిబాబు.



## ముద్దుగా ఆడతాడు!

అంతా సచిన్ సచిన్ అంటారుగానీ నాకైతే గంగూలీయే నచ్చుతాడు. చూడటానికి ముద్దుగా ఉంటాడు. ఆటకూడా ముద్దుముద్దుగా ఆడతాడు. చిత్రం ఏంటో తెల్సా? నేను టి.వి.లో అతడి మ్యాచ్ ఫస్ట్‌టైమ్ చూస్తున్నప్పటినుంచే ఇరగదీసి ఆడుతున్నాడు!! వండర్‌ఫుల్ గై! సౌరవ్ తర్వాత అజయ్ జడేజా నాకు ఇష్టమైన ప్లేయర్ అంటూ ఈమధ్య రోజా వరల్డ్ కప్ క్రికెట్‌లో మనవాళ్ల 'ఆటకారి'తనంమీద అభిప్రాయం చెప్పింది. ముద్దుగా ఆడటం ఏమిటో రోజాయే చెప్పాలి!

ఎల్.



"నీకు రావడం ఇష్టం లేకపోతే చెప్పు, నా తంటాలేవో నేను పడతాను!" అందామె.

"అయ్యబాబోయ్! అంతమాటనేయకండి, ఇప్పుడే వచ్చేస్తాను!" అంటూ గిరుక్కున వెనుతిరిగి పరుగెత్తాడు చిట్టిబాబు.

ooo

శుభ్రంగా స్నానం చేసి చిట్టిబాబు తిరిగొచ్చేసరికి, ఆమె ఫ్రెష్‌గా తయారై సిద్ధంగా ఉంది. ఆమెతో కలిసి ఆ వీధిలో నడుస్తుంటే శృంగార రసాధిదేవతతో రాజ వీథుల్లో ఊరేగుతున్నట్లుగా తాదాత్మ్యం చెందాడు చిట్టిబాబు.

వీధి మలుపు తిరిగిన వెంటనే, ఎదురుగా కనపడిన ఆటోను విలాసంగా చేయి ఊపి దగ్గరకు పిలిచిందామె. ఆటోలో కూర్చుని పక్కకు జరిగి, అతడి వైపు చూసి, రా!" అందామె.

కాళ్లూ, చేతులూ సన్నగా ప్రకంపిస్తూంటే ఆమె పక్కన కొంచెం దూరంగా సర్దుక్కూర్చున్నాడు చిట్టిబాబు. ఆమె పక్కన కూర్చుని ఆటోలో ప్రయాణిస్తున్నంతసేపూ అతడి మనసు దూదిపింజలా గాల్లో తేలిపోయింది. ఇహ రోడ్లమీది గతుకుల్లో ప్రయాణం చేసినప్పుడైతే అతడు పిచ్చివాడే అయిపోయాడు. తన దేహమతడికి తగిలిన ఏ సందర్భంలోనూ ఆమె నొచ్చుకున్నట్టుగా కనిపించలేదతడికి.

పెద్ద బజార్లోకి వెళ్లిన తర్వాత ముందుగా ఓ రెడీమేడ్ బట్టల దుకాణంలోకి దారితీసిందామె. 'పిల్లలకేమైనా బట్టలు కొంటుందేమో?' అనుకున్నాడు చిట్టిబాబు.

"మాకింకా పిల్లలు లేరోయ్! అప్పుడే వద్దనుకున్నాం. నా గురించే ఇక్కడికి తీసుకొచ్చాను!" అందామె అతడి మనసులోని ఆలోచనను పసిగట్టినట్టుగా. సరాసరి లోపలికి నడిచి, "కాటన్ బ్రాస్ ఉన్నాయా?" అందామె. తలూపి ఆమెవైపు ప్రశ్నార్థకంగా చూశాడు సేల్స్‌మేన్.

"ఓహ్ ... సైజు చెప్పనే లేదు కదూ!" అంటూ కావాల్సిన నంబరు చెప్పిందామె చాలా మామూలుగా.

చిట్టిబాబు గుండె ఒక్కసారి ఆగి కొట్టుకుంది. కనుకొసల్నించి ఆమెవైపు నరాలు బిగబట్టి చూసి అతి కష్టంమీద చూపును మళ్లించుకున్నాడు.

"ఇది చూడవోయ్, ఎలా ఉందీ?" అందామె మోచేత్తో అతణ్ణి పొడిచి, తన చేతిలోని బ్రాను చూపిస్తూ. ఒంట్లోని వేడి ఎగదన్ని మొహమంతా చెమట్లు పట్టాయతనికి.

"కలర్స్ కంటే వైటే బెస్ట్ కదూ?" అని, "ఇది పాక్ చేయండి!" అంటూ కౌంటర్ వైపు నడిచిందామె. దారిలో నడుస్తూ "నైలాన్ వాడ్డమంటే మహా చెడ్డ చిరాకోయ్ నాకు. కాటన్‌వైతే చక్కగా ఎప్పటికప్పుడు ఒంటిమీద తడిని పీల్చుకుని ఆరిపోతూ ఫ్రెష్‌గా ఉన్న ఫీలింగ్ కలిగిస్తాయి!" అందామె.

"అవునవును!" అన్నాడు చిట్టిబాబు ఆమె ఫ్రాంక్‌నెస్‌కు ఆశ్చర్యపోతూ. తర్వాత కూరల మార్కెట్‌కు దారితీసిందామె.

"కొమ్మరటి పళ్లంటే నాకు చాలా ఇష్టం. నీకిష్టమేనా? అరటిపళ్లు ఆడవాళ్లకు తప్ప మగవాళ్లకంతగా ఇష్టముండదంటారాయన. నీకూ అంతేనా?" అని, అతడి సమాధానం కోసం ఎదురు చూడకుండా డజను పళ్లు సంచిలో వేసిందామె.

కొంచెం ముందుకు నడిచి, "అదిగో, నారింజ పళ్లంటే మావారికి మహా మోజు. వడ్లపూడివంటే మరీనూ. మీ ఊళ్లో అవెక్కడ దొరుకుతాయి? ఇవీ బానే ఉన్నాయిలే!" అంటూ చేతికి ఇమడని సైజులో ఉన్న నారింజ పళ్లను ఎంపిక చేసి సంచిలో వేసింది.

"మనిషంత సన్నగా ఉంటారా? నారింజ పళ్లు మాత్రం ఇంతింతుండాలాయనకు!" అంటూ అరచేతిని విప్పి చూపించి నవ్విందామె. విప్పార్చిన ఆమె చేతివైపు చూసి తల దించుకున్నాడు చిట్టిబాబు.

"మీ ఊళ్లో ఏమేం కూరగాయలు దొరుకుతాయోయ్!" అంటూ మరోవైపు నడిచి నాలుగు రకాల కూరగాయలూ ఉన్న దుకాణం ముందాగి, "ఇదిగో, ఈ వంకాయలు చూడవోయ్! పొడుగ్గా, లావుగా నవనవలాడుతూ ఎంత ముద్దొస్తున్నాయో!" రెండు చేతుల్లోకీ వాటిని తీసుకుని మురిసిపోతూ అందతనితో.

"మావారున్నారు చూశావూ.... చేతి వేళ్లలా సన్నగా, పొడుగ్గా ఉండే బెండకాయలన్నా, చిన్న చిన్న దొండకాయలన్నా ఏంతో ప్రీతి ఆయనకు. పతి దేవులు కదా మరి! ఆయన గోడు పట్టించుకోక తప్పదు కదా!" అంటూ చిట్టిబాబు రెండు చేతుల్లోనూ పట్టుకున్న సంచుల్లో తను ఏరినవాటిని తూయించి చకచకా వేయించసాగిందామె.

బజారు పని ముగించుకుని ఇంటికొచ్చాక, "మీ ఊళ్లో అన్ని సరుకులూ బానే ఉన్నాయి కానీ, గాలే సరిగ్గా ఆడటంలేదయ్యా!" అంటూ పవిట తీసి విసురుకోసాగిందామె, మధ్యగదిలో చతికిలపడి కూర్చుంటూ.

నోరు వెళ్లబెట్టి అలాగే చూస్తూండిపోయాడు చిట్టిబాబు చాలాసేపు. తర్వాత ఆమెతో కలిసి వంటింట్లోకి చొరబడి కూరగాయలన్నీ సర్దాడు. ఈలోగా ఆమె కాఫీ తయారుచేసి అతడికో కప్పు అందించి, తనో కప్పు అందుకుంటూ, "కొత్తిల్లు కదా? ఇవ్వాళ మాకు తోడు పడుకుంటావా?" అందామె.

"మీవారూ ....?" అన్నాడు చిట్టిబాబు సగం అనుమానంగానూ, సగం సంతోషంగానూ.

"సరేలే .... ఇందాక సామాన్లు దింపినప్పుడు ఇల్లొదిలినాయన ఇంటికెప్పుడు చేరుతారో ఆయనకే ఎరుక! నువ్వింటికి వెళ్లి మీ అమ్మగారితో చెప్పొచ్చేయ్! ఈలోగా వంట ప్రయత్నం చేస్తాను!"

అందామె.
లోపలి నుంచి ఆనందం తన్నుకొస్తూండగా, "ఏం ఫర్వాలేదండీ, మా అమ్మ ఇందాకే చెప్పింది. మీకేం కావాల్సినా చూడమని. ఏవైనా పనుంటే చెప్పండి!" అన్నాడు చిట్టిబాబు.
"నువ్వు చేయగలిగిన పనులన్నీ చేసేశావ్!" అని ఒక్క క్షణం ఆగి, "మిగిలినవి నేనే చేసుకోవాలి, లేదూ ...." అంటూ సన్నగా నవ్విందామె.
ఆమె మాటల్లోని శ్లేష అర్థమయ్యీ కాకుండా పిచ్చెక్కిస్తోంది.
ఆమె వంట చేస్తున్నంతసేపూ వంటింట్లోనే ఉండి ఆమెకు కావాల్సినవి తీసి అందిస్తూ అన్ని కోణాలనుంచీ ఆమెను పరీక్షగా చూసి చూసీ బాగా అలసిపోయాడు చిట్టిబాబు.
ఊరంతా తిరిగి తిరిగి తొమ్మిదిన్నరకొచ్చా డామిడ పతిదేవుడు. వస్తూనే, "భోజనం వడ్డించేయవోయ్, చాలా ఆకలిగా ఉంది!" అంటూ అర్జెంటుగా చేతులూ, కాళ్లూ కడుక్కొచ్చి నేలమీదే చతికిలపడ్డాడు.
చిట్టిబాబును చూసి, "నువ్వింకా ఇక్కడే ఉన్నావా?" అని, "ఏవోయ్, అప్పటినుంచీ ఇక్కడే ఉంచేశావా కుర్రాణ్ణి? మొదటిరోజే ఇలా పిండేస్తే కుర్రాడు నీరుకారిపోడూ?" అన్నాడు భార్యతో.
"మీ అంత అర్భకుడేం కాదులెండి. రెండుచేతులతోనూ రెండు సంచుల్నీ అవలీలగా మోశాడు. చేతుల్లో చేవగలవాడే!" అందామె.
చిట్టిబాబుకి ఏనుగెక్కినంత సంబరం కలిగింది.
దంపతులిద్దరి బలవంతంమీదా వాళ్లింట్లోనే భోంచేసి హాల్లో నడుం వాల్చాడు.
వంటింట్లోని సామాన్లన్నిటినీ చకచకా సర్ది, చిట్టిబాబు చూస్తూండగానే పక్క గదిలోకి నడిచి తలుపులు బిగించిందామె.
హాల్లో పడుకున్న చిట్టిబాబు కెంత ప్రయత్నించినా నిద్ర రావడంలేదు. అతడూ, ఆమె ఏం చేస్తూండి ఉంటారు లోపల? మదగజంలాంటి ఆమె ముందు ఆ బక్క మావటాడు నిలబడగలడా?
అతడు నిలబడగలడో లేదో గానీ, చిట్టిబాబు మాత్రం నిలబడలేకుండానూ, పడుకోలేకుండానూ సతమతం కాసాగాడు. కాస్సేపయ్యాక ఆమె గుసగుసగా మాట్లాడుతూండటం వినిపించిందతడికి. ఆమె ఏదో మాట్లాడుతున్నట్టుగా తెలుస్తోందిగానీ, ఆ మాటల సారాంశమేమిటో ఓ పట్టాన అర్థం కావడంలేదతడికి.
ఇహ తట్టుకోలేక వాళ్లిద్దరూ పడుకున్న గది గుమ్మం వద్దకు చేరి మోకాళ్లమీద కూర్చుని చెవుల్ని తలుపులకానించాడు. ఈసారి కూడా వినపడటంలేదు గానీ, అస్పష్టంగా వినవస్తున్న గుసగుసలమధ్య, నేపథ్య సంగీతంలా గాజుల చప్పుళ్లు మాత్రం స్పష్టంగా వినిపించాయతడికి.
ఒంట్లోని రక్తం ఎదురు ప్రవహిస్తుంటే తట్టుకోలేక అక్కడ గుమ్మానికడ్డంగా చేరగిలబడ్డాడు చిట్టిబాబు.
ఆ రాత్రి ఎప్పుడు నిద్ర పట్టిందో అతడికే తెలియదు.

ooo

ఆ తర్వాతి వారం రోజుల్లోనూ ఆమె గురించి క్షణం కూడా ఆలోచించకుండా ఉండలేని స్థితికొచ్చేశాడు చిట్టిబాబు. ఊరంతా ఆమెకు తిప్పి చూపించాడు. ఎక్కడ ఏ వస్తువులు దొరుకుతాయో అన్నీ వివరంగా తీసుకెళ్లి చూపించాడు.
ఆమె చీరలు, జాకెట్లు మడతబెట్టాడు. అతడు గదిలో ఉన్నా పట్టించుకోకుండా మరో వైపుకు తిరిగి జాకెట్లు మార్చుకునేదామె.
ఓ రోజతడు వెళ్లేసరికి ...
బీరువాలో బట్టలు సర్దుతోందామె. వెనుకగా వెళ్లి ఆమెకు మూడంటే మూడే అంగుళాల దూరంలో నిలబడ్డాడు చిట్టిబాబు.
వెనుక అలికిడి కావడంతో ఇటు తిరిగిందామె. ఆమె వదిలే ఊపిరి అతడికి వేడిగా తగుల్తోంది. తన దేహాన్ని తాకుతూ అతడు నిలబడినా ఆమె కోపం తెచ్చుకోలేదు సరికదా, "ఏవిటోయ్, ఏవిటీ సంగతీ? ఇంత హడావుడిగా ఊడిపడ్డావ్?" అంది ఎప్పటిలానే నవ్వుతూ.
ఆ నవ్వులో అతడికేం అర్థాలు గోచరించాయోగానీ, ఇహ తనను తాను నిగ్రహించుకోలేకపోయాడు చిట్టిబాబు. రెండు చేతుల్నీ ఆమె చుట్టూ వేసి దగ్గరకు లాక్కుని ఆమె పెదాలమీద గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు.
ఒక్క విసురుతో అతణ్ణి తోసి, ఈడ్చిపెట్టి చెంపమీద కొట్టి, "రాస్కెల్! బయటకు నడు! ఇంకొక్క క్షణం ఇక్కడున్నావంటే నీ ప్రాణం తీస్తాను! అభిమానంగా అన్ని పనుల్లోనూ సాయం చేస్తోంటే బుద్ధిమంతుడివనుకున్నాను. నీ మనసులో ఇటువంటి ఆలోచనలున్నాయని ఏమాత్రం పసిగట్టినా ఎప్పుడో నిన్ను దూరంగా ఉంచేదాన్ని!" అందామె రొప్పుతూ.
చిట్టిబాబుకు ఉక్రోషం వచ్చింది.
"ఏ ఉద్దేశమూ లేకుండానే నాతో ఎందుకింత చనువుగా ఉన్నారు? రాసుకు పూసుకు తిరిగి, నాతో కావాల్సిన పనులన్నీ చేయించుకుని, తీరా విషయానికొచ్చేసరికి నీతులు చేస్తారేమిటి?" అన్నాడు చిట్టిబాబు రోషంగా.
ఆమెకు అంతులేని ఆగ్రహం వచ్చింది. "అవును ... ఈ ఊరు కొత్త గనుక, నీ సాయం లేకపోతే మాకు జరుగుబాటు కాదనే నిన్ను నా చుట్టూ తిప్పుకున్నాను. నువ్వు మాకు చేసిన సాయానికి ప్రతిగా నిన్ను రాసుకు పూసుకు తిరిగి నిన్ను సంతోష పెట్టాను, సరేనా? ఇప్పుడు నీ అవసరం లేదు! నువ్వు చేసిన ఉపకారానికీ, నేను నీకు కలగజేసిన ఆనందానికీ చెల్లు! ఇక దయచేయ్!" అందామె కుడిచేతి చూపుడు వేలిని గుమ్మంవైపు చూపిస్తూ.

■

## వయసు తరిగే..



మామూలుగా మనందరి వయసు ఏటికేడాదిగా ఏటా పెరిగిపోతుంటుంది. అదే సినీ తారల విషయంలో నైతే ఆ వయసే ఏటికేడాదిగా తరిగిపోతుంటుంది. ఆమధ్యనెపుడో సాక్షి శివానంద్ అయితే ఏకంగా ' మీ పెళ్లెపుడని' అడిగితే, ' ఇపుడేనా? నాకిపుడే పెళ్లాడే ఉద్దేశ్యం లేదు. మెచ్యూర్ అయ్యాకే పెళ్లి చేసుకుంటా'నని వగలు పోయింది. ఇపుడేమో తాజాగా రంభ 'నా వయసు 21' అంటున్నది.